వైయస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 14 అక్టోబర్ 2022


## ప్రతి ఇంట్లో సంతోషాన్ని నింపాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం

### - వైఎస్. అవినాష్‌రెడ్డి



**చక్రాయపేట, అక్టోబర్ 13ప్రభాతవార్త:**

ప్రతి ఇంట్లోనూ సంతోషాన్ని నింపాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్. అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైఎస్సార్ జిల్లా చక్రాయపేట మండలం సురభి గ్రామం లక్ష్మీపురం పాయలోపల్లె ఊటుకూరు వాండ్లపల్లి బోడి గుండుపల్లెలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భగంగా ప్రతి ఇంటికి వెళ్లి అక్క చెల్లెమ్మలను, అవ్వతాతలను, అన్నాతము ళ్లను అప్యాయంగా పలకరించారు. ఏ కష్టం వచ్చినా జగనన్న అండగా ఉన్నాడని ప్రతి ఇంటికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలోనూ ఆయనకు జనాలు నిరాజనాలు పలికారు. ఆయన వెంట ఓఎస్‌డి అనిల్‌కుమార్ రెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, జడ్పీటిసి శివప్రసాద్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, మండల సమన్వయకర్త ఓబుల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తి, సర్పంచ్ రమణమ్మ, రామాంజనేయులు, నారాయణ, నాగిరెడ్డి, సుబ్బయ్య, వెంకటరమణ, పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుప్పం ప్రసాద్‌రావు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసైన్మెంట్ కమిటీలో పక్కాగా చేపట్టాలి : ఆర్డీవో



**రామాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త**

జరగబోవు అసైన్మెంట్‌కమిటీలో అర్హులందరికి పక్కాగా కమిటీ జరిగేలా చూడాలని రాయచోటి ఆర్డీవో రంగస్వామి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలో చేపట్టనున్న అసైన్మెంట్ కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్దిఆరుల భూములును క్షేత్రస్థాయి లోకి వెళ్లి ఆయన పరిశీలించారు. అనంతరం నీలకంఠ్రావు పేట పరిధిలో అసైన్మెంట్ కోసం ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు భూములను క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఆయన పరిశీలించారు. రెవెన్యూకు సంబందించిన వ్యవసాయ భూములు రికార్డుల భూములను పరిశీలించి ఎంత మంది గ్రామంలో అసైనడ్ భూములకు ధరఖాస్తు చేశారని వాటిపై ఆయన ఆరాదీశారు. భూములు పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు. అనంతరం ఆ గ్రామంలోనే ఆటలమ్మ దేవత భూములను సంబందించి రెవెన్యూ రికార్డులో సర్వే నంబర్ 62 కు సంబందించి 2-96 ఎకరంలో భూమి దేవత పేరు మీద ఉండగా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఈ భూమి తన పేరు మీద ఉందని పట్టాను ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చారు. ఈ భూమికి సంబందించిన రికార్డులను పరిశీలించి నివేదిక పంపాలని తహశీల్దార్ సత్యానందంను ఆదేశించారు.

# పరీక్ష ఫలితాల మెరుగుదలకు పటిష్ఠ చర్యలు

### 10వ తరగతి, ఇంటర్‌లో ప్రత్యేక ప్రణాళికలు - సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున





**బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 13 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాలలో 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో మరింత మెరుగైన ఫలితాలను రాబట్టడానికి పటిష్ఠమైన చర్యలు చేపట్టామని, దీని కోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. విద్యార్థులతో పాటు తరగతి గదిలో కూర్చొని 10వ తరగతి పాఠ్యాంశం విన్నారు. మండల కేంద్రంలోని డా॥ బి. ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందరి్శంచి అక్కడి పరిస్థితులను పరిశీలించి విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్సీ గురుకులాలలో 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధిస్తున్నారని, ఈ ఫలితాలతో సంతృప్తి చెందకుండా 100కు 100 శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశ ప్రణాళిక ప్రకారంగానే విద్యార్థులకు బోధించాలని, ఏడాదిలో పూర్తి చేయవలసిన సిలబస్‌ను 2, 3 నెలల్లో పూర్తి చేయకూడదని సూచించారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలు నిర్వహించి, తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై దృష్టి పెట్టాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థి ఏ సబ్జెక్టు ఫెయిల్ అయితే ఆ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకొని ఫెయిల్ అయిన విద్యార్థులకు మళ్ళీ ఉత్తీర్ణులయ్యే వరకూ వారికి తర్ఫీదు ఇవ్వాలన్నారు. మంచి మార్కులు సాధించిన సబ్జెక్టు ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేస్తామని, అలాగే ఇటీవల ఇదే గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బ్రహ్మసాగర్ కాలువలో పడి మృతిచెందిన నేపథ్యంలో ఈ సంఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మినహా ఒంటరిగా బయటికి పంపకూడదని ప్రిన్సిపాల్ చెన్నయ్యను ఆదేశించారు. విద్యార్థులు పెన్నులు, పుస్తకాల కోసం అంటూ బయట దుకాణాల వద్దకు పంపించకూడదని, విద్యార్థులకు అవసరమైన వాటిని పాఠశాలలోనే అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఇటీవల మృతిచెందిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి తగిన సహాయం అందజేస్తామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సుకన్య, జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఈడి డా॥ వెంకట సుబ్బయ్య, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మెన్ సునీల్ కుమార్, పీడి రామచంద్రా రెడ్డి, సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మంగారి సన్నిధిలో మంత్రి మేరుగు నాగార్జున :**

కాలజ్ఞాన కర్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారిని మంత్రి మేరుగు నాగార్జున దర్శించుకోవడం జరిగినది. ఆయనకు మఠం మేనేజర్ ఈశ్వరయ్యాచారి ఆలయ లాంచనాలతో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకోవడం నా జన్మ ధన్యమైందని, సమాజంలో జరిగేవి, జరగబోయేవి ముందుగానే చెప్పిన మహనీయుడు శ్రీ బ్రహ్మంగారు అని, అజ్ఞానులను జ్ఞానులుగా మార్చినటువంటి సంఘ సంస్కర్త బ్రహ్మంగారు అని, ఆయన ఇక్కడ సజీవ సమాధి కావడం ఇక్కడి వారు చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు.

## జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలే ఉత్తమ పాలనకు నిదర్శనం

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి






**చిన్నమండెం, అక్టోబర్ 13ప్రభాతవార్త:**

సిఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలం చిన్నమండెం సచివాలయం-1 పరిధిలో మంగలవీధి, అరబ్ స్ట్రీట్, మెయిన్ బజార్, చౌడికుంట, దర్గా కాలనీలలో శ్రీకాంత్‌రెడ్డి గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పాలన అందిస్తూ పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా అవినీతి లేని విధంగా పథకాలును అందిస్తున్నారని, ఈ పథకాలను మరింత సమర్థవంతంగా, పటిష్టంగా అమలు చేసేందుకు, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ప్రజల నుంచి మంచి సలహాలు, సూచనల కోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు సూచించారు. అర్హత ఉండి సాంకేతిక, ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పథకాలు వర్తింపచేయాలని సంబంధిత శాఖాధికారులను శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలని గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేశారన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా దళారుల జోక్యం లేకుండా, కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేయకుండా ఇల్లు కదలకుండా అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ రోజుల్లో కూడా సిఎం జగన్‌ను ఆశీర్వ దించాలని శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ దేవనాథరెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఉర్దూ పాఠశాలకు ఎదురుగా ఉన్న వీధిలో రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని తొలగించాలని స్థానికులు కోరగా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరం ఉన్న చో సిసి రోడ్లు, డ్రైనేజిలు నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో మం డల ఉపాధ్యక్షుడు మాయన ఏజాస్ అలీఖాన్, సర్పంచ్ నజీర్ అహమ్మద్, కోఆప్షన్ సభ్యుడు గౌస్‌సాబ్, ఎంపిటిసిలు రమేష్, వెంకటప్ప నాయు డు, రెడ్డెప్ప, సర్పంచ్‌లు ముసల్ రెడ్డి, దామోదర్, లక్ష్మీ రెడ్డి, దేవపట్ల నజీర్ బాషా, అఫ్రోజ్, వైసిపి నాయకులు నీరంజన్ రెడ్డి, సలీం, జహీర్ ఖాన్, బురన్ ఖాన్, ఏకా, సాధిక్, నారాయణప్ప, సుదర్శన్ బాబు, శేషారెడ్డి, సజాద్, జయశంకర్ రెడ్డి, ఖదీర్, సుబ్బారెడ్డి, శివారెడ్డి, గిరివిరెడ్డి, సారుల్లా, సైఫ్ అలీఖాన్, సుగతుల్లా, ఖాజా ఖాన్, చంద్ర రెడ్డి, మండల స్థాయి అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## కడప ఓల్డ్ సిటీలో సమస్యల వెల్లువ

**- రోడ్లపై గుంతలు- అధికారుల కళ్లకు గంతలు**

**- తిరిగేసిన తెప్పలు - పూడికల కుప్పలు**



**కడప ఏడురోడ్లు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

కడప ఓల్డ్ సిటీ పరిధిలోని డివిజన్‌లలో అనేక సమస్యలు ఏళ్ల కొద్దీ పరిష్కారానికి నోచుకోవడం లేదు. రోడ్లు, మురికి కాలువలు, స్మశానాల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం మాదిరి పడి ఉన్నాయి. పట్టించుకునే నాథులే కరవయ్యారు. విషయానికొస్తే.. స్థానిక 36వ డివిజన్ పరిధిలోని కట్టకింద హరిజనవాడ, దళితుల స్మశానం, 37వ డివిజన్ హిందువుల స్మశానం సమస్యలు ఇంత వరకు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అలాగే 37వ డివిజన్ అల్మాస్‌పేట, సాయిపేట లింకు రోడ్డు దాదాపు 200 మీటర్ల ఉంటుంది. ఈ రోడ్డుపై దశాబ్దాలుగా గుంతలున్నాయి. అధికారులకు, ప్రజా ప్రతినిధులు కళ్లకు గంతలు కట్టుకొని తిరుగుతున్నారు. అందుకు ఈ గుంతలు కానరావడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక 39వ డివిజన్ మోచంపేట వెళ్లే మార్గంలో పాత రెడ్ క్రాస్ వద్ద మెయిన్ రోడ్డు మీద మురుగు కాలువలోని పూడికలు తీసి రోడ్డుపై కుప్పలు వేశారు. తొలగించడం మరిచారు. అసలు తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్న సమయంలో తిరిగేసిన తెప్పలుగా ఉన్న పూడికల కుప్పలు తిరిగి కాలువలోకి పడడమో లేదంటే రోడ్డుపై బురదలలా పారడమో జరుగుతోంది. ఇలా ఓల్డ్ సిటీ పరిధిలోని అనేక డివిజన్లలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. అధికారులు, ప్రజజా ప్రతినిధులు, కమిషనర్, మేయర్ దృష్టి సారించి పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## జగన్ ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా



**కడప, అక్టోబర్ 13 ప్రభాతభార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని లబ్దిపొందాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. గురువారం నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంఛార్జి సమ్మెట బసవ రాజు ఆధ్వర్యంలో అల్మాస్ పేట-1వ సచివాలయం పరిధిలోని అల్మాస్ పేటలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటు 37వ డివిజన్ కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంఛార్జి సమ్మెట బసవరాజు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, వైఎస్ ఆర్సీపి యువనాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, వైకాపా నాయకులు, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అరటి ధరలు లేక అప్పుల ఊబిలో రైతన్నలు



**ఓబులవారిపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

ప్రతి ఏడాది రైతులు ఎకరానికి రూ.లక్ష చొప్పున అరటి పంటను సాగు చేసి పంట మార్కెట్‌కు తరలించే లోపు ఒక పక్క ప్రకృతి వైపరిత్యాలు, పంటకు తెగుళ్లతో పండ్ల తోటలు పాడైపోతుండేవి. ఈ నేపథ్యంలో అరటి రైతులకు ఆశించిన మేర ధర రూ.15 నుంచి కేజీ రూ.20 ఒక్క సారిగా ధరలు ఆకాశాన్ని అంటడంతో రైతన్నల మోములో చిరునవ్వులు చిగురించాయి. నెల తిరక్క ముందే ఒక్క సారిగా ధరలు తగ్గి రూ.5, రూ.4 కేజీకి వ్యాపారులు కొనడంతో రైతన్నలు తీవ్ర మనస్థాపం చెందుతున్నారు. అయితే కష్టపడిన పంటకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. వ్యాపారానికి పంటలు పండించేందుకు అప్పులు ఇచ్చిన యజమానులు వ్యాపారులు డబ్బులు కట్టమని ఒత్తిడి చేయడంతో కొంత మంది రైతులు అప్పులు కట్టలేక దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి అన్ని విధాలా రైతులకు మంచి జరిగేలా పంటల వల్ల నష్టాలు లేకుండా పంటకు పెట్టిన పెట్టుబడులు గిట్టుబాటు ధరలు అందేలా అధికారులు, నాయకులు చొరవ చూపాలని రైతన్నలు కోరుతున్నారు.

## అభివృద్ధిలో అగ్రగామి ఆంధ్రప్రదేశ్




## జిల్లా రీసర్వే పనులు వేగవంతం చేయండి

**-కలెక్టర్‌లు, జేసీలను ఆదేశించిన సీసీఎల్‌ఏ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్**





వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జాయింట్ కలెక్టర్

**రాయచోటి.అక్టోబర్ 13 ప్రభాతవార్త**

జిల్లాలలో రీ సర్వే పనులు వేగవంతం చేయాలని కలెక్టర్‌లు, జేసీలను సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్ ఆదేశించారు. గురువారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యలయం నుంచి సమగ్ర రీసర్వే పై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్ సెక్రటరీ ఇంతియజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు ఏడి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్ మాట్లాడుతూ రీసర్వే కార్యక్రంలో భాగంగా ఫైనల్ ఆర్ఓఆర్, డిఎల్ఆర్ పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా భూ హక్కు పత్రాలు వెరిఫికేషన్ చేయాలన్నారు. ఈ నెల 22వ తేదీ లోపల ఈ కార్యక్రమం పూర్తి చేయాల్సి ఉన్నందున సకాలంలో పర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రికార్డులకు సంబందించి ఎడిట్ ఆప్షన్ ఇవ్వడం జరిగిందని అవసరం అయిన చోట ఈ ఆప్షన్‌ను ఉపయోగించి రికార్డులు సక్రమంగా ఉండేటట్లు చూడాలని అన్నారు. ఫైనల్ ఆర్ఓఆర్ ఇచ్చిన తర్వాత ఎడిట్ ఆప్షన్ చేయడానికి వీలు ఉండదు కాబట్టి ముందుగానే ఏవైనా తప్పులు ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. రీ సర్వేలో భాగంగా పలు అంశాలపై కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లకు దిశా నిర్ధేశం ఇచ్చారు. అనంతరం అధికారులతో జేసి మాట్లాడుతూ సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ఇచ్చిన సూచనలు మేరకు పక్కాగా అమలు చేయడంతో పాటు ఎటువంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేయాలని సూచించారు. ఫైనల్ ఆర్ఓఆర్, డిఎల్ఆర్ పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు.

## లక్ష్యసాధన దిశగా అధికారులు కృషి చేయాలి

**రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది**



**రాయచోటి, అక్టోబర్ 13ప్రభాతవార్త:**

ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం లక్ష్యమని లక్ష్యసాధన దిశగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది పేర్కొన్నారు. గురువారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, జగనన్న స్వచ్ఛ సంకల్పం, ఎన్‌ఆర్ఈజీఎస్, ప్రభుత్వ ప్రియారిటీ భవన నిర్మాణాలు, జల్ జీవన్ మిషన్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ సురేష్‌కుమార్, ఈఈలు చంద్రశేఖర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసన్నకుమార్, డిపివో నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ గ్రామ, పట్టణ ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజలు ఆరోగ్యకరైన పరిసరాల్లో పరిశుభ్రమైన వాతావరణంలో గడపాలన్నదే క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) జగనన్న స్వచ్ఛ సంకల్పం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ జగనన్న స్వచ్ఛ సంకల్పం ద్వారా ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణను చేపట్టడంతో పాటు ప్లాస్టిక్, పాలిథిన్ వ్యర్థాలను వేరుచేస్తూ చెత్త సేకరణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. భవన నిర్మాణాలలో నిర్లక్ష్యం చూపితే సహించేది లేదని హెచ్చరించారు.

# పాలకులు మారినా మార్కెట్ యార్డు రాత మారేదెన్నడో?

- అలంకారప్రాయంగా అగ్రి టెస్టింగ్ ల్యాబ్
- నిలిచిపోయిన నిర్మాణాలు
- నిరుపయోగంగా షెడ్లు
- యార్డులో పందుల సంచారం



అలంకారప్రాయంగా అగ్రి టెస్టింగ్ ల్యాబ్.

**బద్వేలు, అక్టోబరు 13 ప్రభాతవార్త :**

రైతులకు ఎంతో ఉపయోగకరమైన మార్కెట్ యార్డు అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చి రైతులకు ఉపయోగపడుతుంటే బద్వేలులో మాత్రం మార్కెట్ యార్డు కేవలం పాలకులకు పదవులు ఇచ్చేందుకు మాత్రమే కనపడుతుంది. రైతులకు మాత్రం ఎలాంటి ఉపయోగంగా కనపడడం లేదని గతంలో రైతులు మార్కెట్ యార్డు పై అసహనం వ్యక్తం చేసిన సంఘటనలు లేకపోలేదు. ప్రస్తుతం పాలకులు మారుతున్నా మార్కెట్ యార్డు తలరాత మాత్రం మారడం లేదు. అర్ధాంతరంగా పనులు నిలిచిపోవడం, సంవత్సరాల కొద్దీ కొద్దిపాటి నిర్మాణాలకే పరిమితం కావడం, మిగిలిన పనులు నిధులు లేక ఆగిపోవడం జరుగుతోంది. ఇదిలా ఉంటే కొన్ని నెలల క్రితం డా॥ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఇక్కడ రైతుల వ్యవసాయానికి సంబంధించిన పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ల్యాబ్ అలంకారప్రాయంగా ఉండిపోయింది. చుట్టూ పిచ్చిమొక్కలు మొలవడమేగాక అటు వెళ్ళాలంటేనే భయపడే విధంగా కనపడుతుంది. పెద్ద గోడౌన్ ఏర్పాటు చేసినప్పటికీ రైతులు ధాన్యాన్ని నిల్వ చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉన్న పాత రూములు రైతుల ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాటు చేస్తే అవి ప్రస్తుతం బయటి వ్యక్తులకు అద్దె రూములుగా మారిపోయాయి. వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మార్కెట్ యార్డు ఛైర్మెన్‌గా కరెంట్ రమణా రెడ్డి భార్య బాధ్యతలు చేపట్టగా వైస్ ఛైర్మెన్‌గా కరెంట్ రమణా రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇది కేవలం పదవులు పొందేందుక మాత్రమే ఏర్పాటు చేశారే తప్ప ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరిగిన పాపాన పోలేదు. ఇదిలా ఉంటే వారిరువురూ కేవలం అలంకారప్రాయంగా పదవులు చేపట్టారే తప్ప మార్కెట్ యార్డు పై దృష్టి పెట్టలేదనే విమర్శలు కూడా విన్పించాయి. అంతేగాక పదవి పొందడంలో కూడా నేతలు అసంతృప్తి చెందినట్లు సమాచారం. ఇదిలా ఉంటే నేడు వారి పదవీ కాలం పూర్తి కావడంతో మరొకరు పదవీ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇలా మార్కెట్ యార్డు అభివృద్ధి జరగకపోయినా పాలక వర్గం మాత్రం మారుతూ ఛైర్మెన్‌గా ఒకరి తరువాత ఒకరు బాధ్యతలు చేపడుతున్నారు. ఇలా ఉంటే ప్రస్తుతం మార్కెట్ యార్డు ముందు పక్క అద్దె రూములు నిర్మించేందుకు పనులు మాత్రం చేపడుతున్నారు. అవి కూడా నత్త నడకన సాగుతున్నాయి. మార్కెట్ యార్డు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని గతంలో అనుకున్నారే తప్ప అది కేవలం అలంకారప్రాయంగా



అద్దె రూములుగా మారిన మార్కెట్ యార్డు రూములు.


(మిగతా IIవ పేజీలో)


## షికారుపాలెంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు

### 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

### పలువురు అనుమానితులను విచారించి వదిలేసిన పోలీసులు





**రాయచోటి, అక్టోబర్ 13ప్రభాతవార్త:**

వీరబల్లి మండలం తాటిగుంటపల్లె గ్రామ పంచాయితీలోని షికారుపాలెంలో గురువారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. షికారుపాలెంలో ని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి పత్రాలు లేని 14 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసుకొని, షికారుపాలెంలో తలదాచుకొని ఉన్న పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి కర్ణాటక, మదనపల్లె, ఇతర ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించి వదిలేశామని రాయచోటి రూరల్ సీఐ లింగప్ప తెలిపారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లె సీఐ వరప్రసాద్, ఎస్ఐలు మహమ్మద్ రఫీ, జయరాములు, రామక్రిష్ణ, రామాంజనేయుడు, వినోద్ కుమార్, స్థానిక పోలీసుల తోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా రాయచోటి రూరల్ సీఐ లింగప్ప మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నకిలీ బంగారం విక్రయం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఇతర ప్రాంతాలకు చెందిన అనుమానితులు గ్రామం లోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా డా.ఎస్ఎండీ తాహిర్

కడప వైద్య విభాగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



నగరంలోని భాగ్యనగర్‌లో ఉన్న మిస్టర్ ఫిట్ జిమ్ నందు సర్వసభ్య సమావేశం నిర్వహించి బాడీ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మరో సారి జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఎస్ఎంఈ తాహిర్‌ను వైఎస్ఆర్, అన్నమ్మయ ఉభయ జిల్లాల ది కడప బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐ భాస్కర్‌రెడ్డి వారి చేతుల మీదుగా నియామకపత్రం ఇచ్చి తామిర్‌ను సన్మానించారు. తాహిర్ మాట్లాడుతూ నా మీద నమ్మకం, విశ్వాసంతో ఇలాంటి పదవి ఇచ్చినందుకు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నూనె నాగేష్, యూనిస్ బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ ముందుకు పోవడానికి మెరుగైన సేవలు అందిస్తామని వారు తెలిపారు.

## రాహుల్ భారత్ జోడో యాత్ర టీ షర్టులు ఆవిష్కరణ

కడప వైద్య విభాగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



భారతదేశ ప్రధానిగా మా ఆశా కిరణం రాహుల్‌ని చూసేందుకు దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని అందు కోసమే దేశ ఐక్యతకు చాటేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో పేరిట కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు మహా పాదయాత్ర చేపట్టారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, పీసీసీ డెలిగేట్ బండి జకరయ్య తెలిపారు. గురువారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ రూపొం దించిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు సంబంధించిన టీ షర్టులను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ దేశాన్ని రక్షించుకోవాల్సిన పాలకుడు తన స్వార్థం కోసం అధికార కాంక్ష కోసం ప్రజల మధ్య విబేధాలు సృష్టిస్తూ విధ్వంసాలకు పాల్పడుతూ బీజేపీ పరిపాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమం కోసమే మహా పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఈ యాత్ర అక్టోబరు 18వ తేదీన ఏపీలో అడుగుపెట్టి కర్నూలు జిల్లా ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజక వర్గంలో 21 వరకు పాదయాత్ర చేయనున్నారన్నారు. ఈ నేపథ్యంలో భారత్ జోడో యాత్ర విజయవంతం చేసేందుకు యువతరం కదలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ నేతలు వంశీ, చంద్రకాత్, ప్రవీణ్, వర్ధన్, అరవింద్, సాయి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం : సర్పంచ్

తంబళ్లపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో దశాబ్ధాలుగా అణగారిన వర్గాలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు లేక అద్దె ఇళ్లలో కాలం గడుపుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత వారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటి స్థలాల సమస్య ఆయన దృష్టికి రాఆ వెంటనే స్పందించి ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు హుకుం జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం తంబళ్లపల్లె సర్పంచ్ నీలూఏ మైనుద్దీన్ తంబళ్లపల్లెకు సమీపంలోని సాయిబాబా ఆలయం ఎదురుగా నిరుపేదలకు ఇంటి స్థలాలు గుర్తించి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ డీఈ శ్రీహరిరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు కేటాయింపు అనంతరం పక్కా ఇళ్లు మంజూరైన ప్రతి లబ్ధిఆరునికి జగనన్న పక్కా గృహం నిర్మించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఈ సంద ర్భంగా పేదలకు కేటాయించిన భూమిని మాజీ ఎంపీపీ ఇందిరా రామలింగారెడ్డి ఆధ్వర్యంలో చదును చేసే కార్యక్రమం ముమ్మరం చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుజాత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లను అభినందించిన ఎస్పీ

కడప క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



బద్వేలులో రెండు రోజుల క్రితం విలువైన నగలతో కూడిన బ్యాగును పోగొట్టుకున్న మహిళకు కేవలం గంట లోనే వెదికి తిరిగి బ్యాగును బాధితురాలికి అందజేయడంలో కీలక పాత్ర పోషించిన ఇద్దరు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ బద్వేలు అర్బన్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహి స్తున్న కానిస్టేబుళ్లు రామకృష్ణ, ఓబులేసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసు శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారని, స్ఫూర్తిదాయకంగా నిలిచారని మున్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలు అరెస్ట్

కడప క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



కడప నగరం ఉక్కాయపల్లి, దేవుని కడప రోడ్డులోని అంకాలమ్మ గుడిలో జరిగిన హుండీ దొంగతనం కేసును చేధించినట్లు చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు కడప అశోక్‌నగర్‌కు చెందిన బండి సందీప్ కుమార్ గతంలో తాలూకా, చెన్నూరు పోలీసు స్టేషన్లలో దొంగతనం కేసులలో ముద్దాయిగా ఉన్నారని, గోగుల సంపత్ ఒంటిమిట్ట పోలీసుస్టేషన్ నందు మేకపోతు దొంగతనం కేసులో ముద్దాయిగా ఉన్నారన్నారు. కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి ఆధ్వర్యంలో తమకు వచ్చిన సమాచారం మేరకు చిన్నచౌకు రోషన్ వారి సిబ్బందితో చిన్నచౌకు పరిధిలోని తాడిపత్రి - తిరుపతి బైపాస్ రోడ్డులోని దేవుని కడప ఆర్చ్ వద్ద ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి రూ.15,650 నగదు, హుండీని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దొంగలను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని డీఎస్పీ అభినందిం చడం జరిగిందన్నారు. ఈ మేరకు వారికి రివార్డుల విషయమై జిల్లా ఎస్పీకి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు.

## రైతులకు పలు అంశాలపై అవగాహన

బద్వేలు రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కోనసముద్రం పంచాయతీ పరిధిలోని రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని సర్పంచ్ బీరం జయ సుబ్బారెడ్డి అన్నారు. రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రైతులకు ప్రభుత్వం నుండి పథకాలు అందే విధంగా వ్యవసాయ సిబ్బంది పని చేయాలని, ఇ-కేవైసీ ఇ-క్రాప్ పంట నమోదు కార్యక్రమం ఎంత వరకు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా, పిఎం కిసాన్, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, వైఎస్సార్ ఉచిత పంట భీమా, వైఎస్సార్ యాత్ర సేవా పథకాలు వంటి పథకాలను అమలుచేసి రైతు భరోసా కేంద్రాలలో ఆయా పథకాలకు సంబంధించిన ప్రక్రియ ద్వారా రైతులకు మేలు జరిగే విధంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## భార్యపై భర్త బ్లేడుతో దాడి ... కేసు నమోదు

దువ్వూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కానగూడూరు గ్రామంలో భార్యపై భర్త బ్లేడుతో దాడి చేయడంతో భార్యకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కానగూడూరుకు చెందిన రేష్మ, అమీర్‌లకు సుమారు 10 సంవత్సరాల క్రితం వివాహం అయింది. ఇటీవల తరుచూ ఇరువురు ఘర్షణ పడేవారు. ఇందులో భాగంగా బుధవారం రేష్మ నిద్రిస్తుండగా భర్త అమీర్ ముఖంపై బ్లేడుతో గాయపరిచారు. దీంతో ఆమెను ప్రొద్దుటూరు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు.

## డిసెంబరు నాటికి సచివాలయాలు సిద్ధం కావాలి

తంబళ్లపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో సచివాలయ వ్యవస్థ పటిష్టం కోసం ఎమ్మెల్యే పెద్ది రెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేస్తున్న కృషికి అనుగుణంగా మండలంలో నిర్మాణ దశలోని సచివాలయాలన్నీ డిసెంబరు నాటికి పూర్తి చేసి తీరాలని ఎంపీడీవో ఆనంద్ కుమార్ కోరారు. గురువారం కన్నెమడుగు నిర్మాణ దశలోని సచివాల యాన్ని ఎంపీడీవో ఆనంద్‌కుమార్, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వరలు తనిఖీ చేశారు. సచివాలయ నిర్మాణ పనులు నాణ్యత బాగుందని అయితే పనులు వేగ వంతం చేయాలని సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో నిర్మాణ దశలోని సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాలు, గ్రామీణ వైద్య కేంద్రాలు, డిజిటల్ గ్రంథాలయాలు, పాల శీతల కేంద్రాలు నిర్మా ణాలు వేగ వంతం చేయాలని గ్రామ పరిపాలన ప్రజల చెంతకు చేరి ప్రభు త్వం, ఎమ్మెల్యే ఆశయం నెరవేర్చాలని కోరారు. పనుల వేగవంతానికి అధికారు లతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఆయన వెంట కన్నెమడుగు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దచెప్పలి విద్యార్థులు దేశానికే ఖ్యాతి తేవాలి

### - విద్యార్థుల సన్మాన సభలో సాయినాథ్‌శర్మ

కడప, అక్టోబరు 13, ప్రభాతవార్త:



పెద్దచెప్పలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భారత దేశానికే ఖ్యాతి తేవాలని తెలుగునాడు సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర తెదేపా నాయకులు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ అన్నారు. కమలాపురం మండలం పెద్దచెప్పలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను గురువారం సాయంత్రం ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దచెప్పలి పాఠశాల ఆవరణలో హెచ్ఎం జాఫర్ సాదిక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్రీడా పాఠశాలకు ఎంపిక కావడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు జాఫర్ సాదిక్, వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ ఎంతో అభినందనీయులన్నారు. జిల్లాకు మొత్తం కలిపి 15 మందికి అవకాశం ఉండగా అందులో 5 మంది స్థానాలు పెద్ద చెప్పలి విద్యార్థులు సాధించడం హర్షణీయమన్నారు. హెచ్ఎం జాఫర్ సాదిక్ మాట్లాడుతూ విద్యా ర్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి సాయినాథ్‌శర్మ చేస్తున్న సేవ శ్లాఘ నీయమన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు సునీల్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి వారికి ఉజ్వల భవిష్యత్తు ఉండేలా చేయడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు మీడియా కోఆర్డి నేటర్ జనార్ధన్‌రావు, ఎంపీటీసీ నాగరాజాచారి, మాజీ సర్పంచ్ హరిత సుధాకర్, రైతు సంఘం నాయకుడు కల్లూరు జనార్ధన్‌రెడ్డి, యాదవ సంఘం నాయకుడు నంద్యాల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు మహ్మద్‌రఫీ, సుంకర హనీఫ్, షకూర్, బీసీ సంఘం నాయకులు లక్ష్మీనరసింహులు, మల్లికార్జున, ఎస్సీ నాయకులు నామాల నాగరాజు, ఏసురత్నం, లక్షుమయ్య పాల్గొన్నారు.

## దృష్టి లోపం లేకుండా జాగ్రత్త పడాలి

### - డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి

తంబళ్లపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి దృష్టి లోపం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోసువారిపల్లె మెడికల్ ఆఫీసర్ నిరంజన్ కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ప్రపంచ దృష్టిలోపం నివారణ దినోత్సవం సందర్భంగా కోసువారిపల్లె పుర వీధుల్లో దృష్టి లోప నివారణపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఏ విటమిన్ కు సంబంధించి ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. తాజా కూరగాయలు, గుడ్లు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని భుజించాలన్నారు. ఒకింత దృష్టి లోపం ఏర్పడితే విద్యార్థులు వెంటనే స్థానికంగా గల ప్రభుత్వ కంటి వైద్య నిపుణుని సందర్శించి తగు వైద్యం తీసుకొని ఆయన సలహాలు సూచనలు తప్పక పాటించాలన్నారు. ర్యాలీలో సీహెచ్‌వో సుమతి, ఎంపీ హెచ్ఈవో వెంకటరమణ, పీఎంఓ ఓ.రెడ్డప్ప రెడ్డి, పీహెచ్ఎన్ సుమలత, వైద్య సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## బలకవారిపల్లెలో ఉచిత కంటి వైద్య శిబిరం

తంబళ్లపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం బలకవారిపల్లె పంచాయతీ హైస్కూల్లో విద్యార్థులకు ఉచిత కంటి శిబిరం జరిగింది. ప్రపంచ దృష్టిలోప నివారణ దినోత్సవ సంద ర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు పీఎంఓ ఓ రెడ్డప్పరెడ్డి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీ హెచ్ఈవో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తాజా కూర గాయలు తీసుకోవాలని భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని సూచించారు. వర్షాకాలం కావడంతో మలేరియా, డెంగీ పలు రకాల జ్వరాలు విజృంభిస్తున్నాయని విద్యార్థులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించుకోవాలన్నారు. తేలికపాటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. వైద్య శిబిరంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలను అవసరం

రాయచోటి రూరల్, అక్టోబర్ 13ప్రభాతవార్త:



మాదవరం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని పనిచేసే ఆరోగ్య సిబ్బంది వడ్డెపల్లె ప్రాథమిక పాఠశాల నందు గురువారం ఉదయం విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య విద్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మెల్) యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి పాఠశాల పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. భోజనానికి ముందు, మల విసర్జన తర్వాతు చేతులు సబ్బు నీటితో శుభ్రంగా శాస్త్రీయ పద్ధతిలో కడుగుకొనాలని తెలిపారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణం, నివాసం గృహాలు వద్ద పరిసరాల పరిశుభ్రతను పాటించా లని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, తేళ్లు, మండ్రగబ్బలు, ఎలుకలు, పాములు ఇంటి పరిసరాల్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులు, చెత్తాచెదారం తల్లితండ్రులకు చెప్పి లేకుండా చేయాలని కోరారు. జ్వరబాధితుల నుండి రక్తపూత నమూనాలు సేకరించి మందులు మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సిహెచ్‌వో షేక్ షహనాజ్, గ్రామ సచివాలయం ఏఎన్ఎం ఆర్. జయసుధ, పాఠశాల ఉపాధ్యా యులు, బి. రెడ్డెప్పలు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య ఘర్షణ...కేసు నమోదు

దువ్వూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు ఉర్దూ పాఠశాల వద్ద భార్యాభర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు. మండలంలోని మీర్ జగన్‌పల్లెకు చెందిన హుసేన్ వల్లీ ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నాడు. అతని భార్య పర్వీన్ ఉర్దూ పాఠశాల నందు ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. వీరిరువురు కుటుంబంలో ఘర్షణలకు పడేవారు. గురువారం హుసేన్ వలీ పాఠశాల వద్దకు వచ్చి పర్వీన్‌ను దుర్భాషలాడాడు. దీంతో భార్య పర్వీన్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రైతుల పథకాలపై అవగాహన

బద్వేలు రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త :



మండల పరిధిలోని తిరువెంగళాపురం రైతు భరోసా కేంద్రం నందు రైతులకు పథకాలపై సేంద్రీయ వ్యవసాయం, పాడి పశువుల పోషకాహార విలువలపై పశు విజ్ఞాన బడి డా॥ హేమలత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు యం.నాగరాజు, పశు విజ్ఞాన బడి డా॥ హేమలత మాట్లాడుతూ రైతులకు పాడి పశువులపై పశు సంవర్ధక శాఖలో ఉన్న పథకాల గురించి, ఏడాదికి ఒక దూడ అనే అంశం గురించి, పశు వైద్య సహాయ శస్త్ర చికిత్సలు, వాటి ప్రయోజనాలు వివరించడం జరిగింది. వ్యవసాయ శాఖలో ఉన్న పథకాల గురించి, సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం గురించి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వివరించారు. బద్వేలు ప్రాంతంలో బీడు భూములు ఎక్కువగా ఉన్నాయని, పెరుగుతున్న జనాభా, ఆహారపు అవసరాలు తీర్చడానికి ప్రతి ఎకరా సాగులోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని, పెట్టుబడి వ్యవసాయం తగ్గించి నాణ్యమైన దిగుబడి సాధించాలని, కాంప్లెక్స్ ఎరువులు ఎక్కువగా వాడరాదని, పొటాష్ ఎరువులను కూడా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రైతుల ప్రయోజనాలు ప్రభుత్వానికి పట్టవా

### -ఇసుక రీచ్‌లకు అనుమతులు ఇవ్వడం... రద్దు చేయడం షరామామూలేనా

### -వీరబల్లి మండలం టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి.అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలు ఏ మాత్రం పట్టడం లేదని, మొదట ఇసుక రీచ్‌లకు ఇష్టానుసారంగా అనుమతులు ఇవ్వడం ఈ అనుమతులపై రైతులు తిరగబడడంతో తిరిగి రద్దు చేసుకోవడం షరా మామూలు అయ్యిందని టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు అన్నారు. మండలంలోని తాటిగుంటపల్లె గ్రామ పంచాయతీలో గురువారం తేదేపా నాయకులతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతులకు జరగబోయే నష్టాన్ని ఏ మా త్రం పరిగణలోకి తీసుకోకుండానే ఇసుక దోపిడికి పాల్పడడం ద్వారా కోట్లాదిరూపాయాలు సొమ్ము కాజేందుకు అధికారులపై ఒత్తిడి తెచ్చి అడ్డగోలుగా అనుమతులు పొందుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి టి.సురేంద్ర, మండల ఉపాధ్యక్షుడు దుర్గం ఆంజనేయులు, గ్రామకమిటి అధ్యక్షుడు భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి

రామాపురం.అక్టోబర్ 13 ప్రభాతవార్త



కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిలోని బండపల్లె సమీపంలోని వీఆర్ పాఠశాలకు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గురువారం రాత్రి వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి సుమారు 65 సంవత్సరాలు వయస్సు పైగా ఉంటాయి. ఇతను మతిస్థిమితం లేకుండా రోడ్లమీద తిరుగుతూ ఉండేవాడని తెలిసింది.

## రాయలసీమపై వైసీపీ కుట్ర

### - శ్రీభాగ్ ఒప్పందంలో విశాఖపట్నం ఎక్కడుంది..

### - ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి సూటి ప్రశ్న..

కడప వైద్య విభాగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ఆడుతున్న డ్రామాలో రాయలసీమను పావుగా వాడుకోవాలని చేస్తున్న ప్రయత్నాలను, రాయలసీమలోని మేధావులు, ఉద్యమకారులు, ప్రజలు సమిష్టిగా ఎదుర్కోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్‌సీపీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి కోరారు. మీడియాతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అమరావతిలో ఉన్న రాజధానిని తొలగించి 3 కొత్త రాజధానులు ఏర్పాటు చేయాలన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో పూర్తిగా నష్టపోయేది రాయలసీమ ప్రాంతమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయలసీమ రచయిత విశ్వ ప్రసాద్‌రెడ్డి, ఆర్ఎస్‌వైఎఫ్ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఎస్ఎఫ్, వీహెచ్‌పీఎస్‌ల నగర కమిటీ ఎన్నిక

కడప వైద్య విభాగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగల పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఎమ్మెస్ఎఫ్, వీహెచ్‌పీఎస్ నాయకులు నగర కమిటీల నిర్మాణంలో భాగంగా కడప జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి మాతయ్య ఆధ్వర్యంలో కడప నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం కమిటీ నిర్మాణం జరిగింది. ఈ కమిటీ నిర్మాణానికి ముఖ్య అతిథులుగా మాదిగల ఉమ్మడి జిల్లా కన్వీనర్ శివయ్య, బీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్న సుబ్బయ్య యాదవ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మానికింద వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమంలో యువత ముందుకు రావాలని మందకృష్ణ మాదిగ ఆశయాలను జాతికి తెలియజేసి గ్రామ స్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నగర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకులు రాజు, వెంకటయ్య, వీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్, ఎంఆర్‌పీఎస్ కోకన్వీనర్ ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌ఛార్జి నరసింహ, రాజా, నాగేష్, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు వేగం పెంచి ప్రజలు సమస్యలు వింటున్న ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:

రాష్ట్ర యువ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేల పనితీరు మెరుగు పడేలా సూచించడంతో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మండలంలోని పలు గ్రామాల్లో గడప గడపకు శ్రీకారం చుట్టడంతో పాటు వేగం పెంచారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాల దిశగా సమస్యలు పరిష్కరించాలని చర్చిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రైల్వేకోడూరులోని వైసీపీ నాయకులు జిల్లా మార్కెట్ ఛైర్మన్ సుకుమార్‌రెడ్డి, ఉప ఎంపీపీ ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ సాయి, పలువురు వైసీపీ నాయకులు గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్న నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి-ఎండీవో

ఓబులవారిపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:

ఆసక్తి గల నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఎండీవో విజయారావు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి రేషన్ బియ్యం పథకం సంబంధించి మంగంపేట గ్రామ సచివాలయ పరిధిలో ఎండీయూ ఆపరేటర్ పోస్టు గత సంవత్సర కాలంలోగా ఖాళీగా ఉన్నందున ప్రస్తుతం జిల్లా జేసీ తమీం అన్సారియా ఆదేశాల మేరకు ఎండీయూ ఆపరేటర్ పోస్టు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కావున పదో తరగతి పాసైన యువకులు ఆసక్తి కల వారు మంగంపేట గ్రామ పంచాయతీలో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## రాజంపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

రాజంపేట అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త

రాజంపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి అధ్యక్షతన నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడిగా జి.రెడ్డయ్య, గౌరవాధ్యక్షుడిగా సిహెచ్ ఓబయ్య, ప్రధాన కార్యదర్శిగా పివి రమణ, గౌరవాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్, ఉపాధ్యక్షులుగా పి.సాలమ్మ, ఎ.బాలాజి, కార్యదర్శులుగా వై.ప్రమీల, కె.ప్రసాద్, కోశాధికారిగా వి.రమణ, కమిటి సభ్యులుగా వై.ఏడుకొండలు, జి.గంగయ్య, పి.విజయ్‌కుమార్, జి.పెంచలయ్యలను ఎన్నుకొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాజ్యలక్ష్మీ

పెనగలూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త



ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పిల్లి రామక్రిష్ణ

పెనగలూరు ఉమ్మడి కడప జిల్లాల్లో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా రాజ్యలక్ష్మీని ఎంపిక చేశారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కడపజిల్లాలో ఈనెల 5న మండల పరిధిలోని చిన్నంపల్లె హెచ్‌డబ్ల్యు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రాజ్యలక్ష్మీకి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకొన్న విషయం పాఠకులకు విధితమే. అయితే ఈనెల 5న జిల్లా పరిషత్ సభాభవనంలో కలెక్టర్ విజయరామరాజు చేతులమీదుగా సన్మానం జరిగింది. ఈ విషయమై మండల ఎస్‌టియుశాఖ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఎస్‌టియు అన్నమయ్య జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పిల్లి రామక్రిష్ణ రాజ్యలక్ష్మీని దుశ్శాలువతో సన్మానించి భగవద్గీతను బహుకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు జగన్నాథరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మారినా మార్కెట్ యార్డు రాత మారేదెన్నడో?

(మొదటి పేజీ తరువాయి)



మార్కెట్ యార్డులో సంచరిస్తున్న పందులు, అర్థాంతరంగా ఆగిపోయిన నిర్మాణం

నామమాత్రంగా కనపడుతుండడం జరుగుతుంది. కానీ రైతులు మాత్రం పంటలు పండించుకొని ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు ఏర్పాటు చేసిన యార్డులు అనేక ప్రాంతాల్లో ఎంతో అభివృద్ధిలో ఉంటే బద్వేలులో మాత్రం పందులు, పశువులకు నిలయంగా, మందు బాబులకు అడ్డాగా మారింది తప్ప రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేదనే విమర్శలు వినపడుతున్నాయి. దీనికి తోడు యార్డులో సివిల్ సప్లయ్ కార్యాలయంతో పాటు ఎక్సైజ్ కార్యాలయం కూడా నిర్వహిస్తున్నారు. వీరికైనా ఉపయోగపడడం ఒకందుకు మంచిదైనా మిగిలినవన్నీ నిరుపయోగంగా కనపడుతుంటాయి. ఉన్న రూములు కూడా బయటి వ్యక్తులకు అద్దెకు ఇచ్చుకునే దుస్థితి ఏర్పడింది. పాలకులు మారినపుడల్లా అభివృద్ధి కూడా జరుగుతూ ఉంటే మార్కెట్ యార్డు రూపురేఖలే మారిపోతాయని పలువురు రైతులు అంటున్నారు.

## మహేష్‌ను పరామర్శించిన సుగవాసి

రాయచోటి టౌన్, అక్టోబర్ 13ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదంలో గాయపడిన కోటి మహేష్‌ను గురువారం టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు పరామర్శించారు. పదిరోజుల క్రితం ప్రమాదంలో గాయపడిన మహేష్ ఆస్పత్రి నుంచి ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసకున్న ప్రసాద్‌బాబు మహేష్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగింది. ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉంది ఆర్థిక పరిస్థితి ఎలా ఉందని తదితర అంశాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాద్ బాబు వెంట మాజీ కౌన్సిలర్ నాగేంద్రరావు, కిరణ్, కె.సి. ప్రసాద్, మన్నేరు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా ఓటు నమోదు చేసుకోండి : సర్పంచ్ రవిప్రకాష్ రెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 13ప్రభాతవార్త:



రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్‌లు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈ తరుణంలో గురువారం రంగససముద్రం పంచాయతీలోని సుందరయ్య కాలనీలో 2019వ సంవత్సరం మనుపు డిగ్రీ, డిప్లొమా, బిటెక్, ఎంబిబిఎస్ మొదలగు అన్ని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారందరికీ ఓటరు నమోదు చేసుకోవలసిందిగా కోరుతూ ఓటరు రిజిస్ట్రేషన్ ఫామ్‌ను వారికి అందజేసి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ చదువుకున్నటువంటి ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని జరగబోవు ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవాల్సిందిగా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు గిరి ప్రణీత్‌రెడ్డి, ఎంపిటిసి కల్వకురి రమణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రాజ్యాధికారం లభించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం

కడప వైద్య విభాగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:



బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారి లభించినప్పుడే వారికి నిజమైన సామాజిక న్యాయం జరిగినట్లు అవుతుందని ఆ దిశగా తాము నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ ఐక్య వేదిక ద్వారా కృషి చేయడమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్ర అధ్యక్షులు మచ్చయ్యగారి నాగ మల్లేష్ తెలిపారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా బీసీలకు ఇంకా ఓటు బ్యాంకు గానే ఉపయోగించుకుంటున్నారన్నారు. దేశంలో బలహీన వర్గాలకు చెందిన వారు 80 శాతం ఉన్నా రాజ్యాధికారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్య, ఉద్యోగ, ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాటుగా ఉండడం అని బీసీ ఐక్యవేదిక ఉద్దేశమన్నారు. ఇప్పటికైనా బీసీలకు రాజ్యాధికారం వచ్చేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యనమల విజయ గోపాల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వినోద్‌కుమార్, గౌరవ అధ్యక్షులు చింత వీర భాస్కర్‌రెడ్డి, గోచి మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించి పేదలను ఆదుకోవాలి

పెనగలూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త



నిత్యావసర సరకులు ధరలు తగ్గించి పేదవారిని ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బాదుడే బాదుడు కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధ్‌నాయుడు అన్నారు. మండల పరిధిలో ఈటమాపురం, నాయుడువారిపల్లె, సింగారెడ్డిపల్లె, కంబాలకుంటల్లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల పరిధిలోని మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తెలుగుదేశం నాయకులు విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పుంవీధుల్లో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వం చేపడుతున్న లోపాలను ఎత్తి చూపుతూ ప్రజలకు తెలిపారు. రోజుకో మద్యం రకం, రోజుకో రేటు అన్నవిధంగా పెంచుకొంటూ పోయి పేదవాడి నడ్డి విరుస్తున్నారు.పెనగలూరు మండల అధ్యక్షుడు ఏంజర్ల నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాదెల రమణ, నాగరాజు, మాజీ సర్పంచ్‌లు కొరముట్ల వెంకటసుబ్బయ్య, మాజీ జిల్లా రైతు సంఘం అధ్య క్షులు పి.కృష్ణమనాయుడు (పికె), కొరముట్ల వెంకటసుబ్బయ్య, కట్టావారిపల్లె సర్పంచ్ నాగేశ్వరరావు, ఆనంద్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు వై.సురేష్, అనితాదీప్తి, మాజీ కోఆప్షన్ సభ్యులు షామీర్‌బాషా, కళా సుందర్, రామసుబ్బయ్య, రామ్‌ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చెన్నరాయునిపల్లెలో కమ్యూనిటి హాల్ నిర్మాణం

**పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా పెద్దతిప్పసముద్రం మండలంలోని టి.సదుం గ్రామం చెన్నరాయునిపల్లెలో చౌడేశ్వరీ ఆలయం వద్ద కమ్యూనిటి హాలు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ కమ్యూనిటి హాలులో జరిగే పనులపై పంచాయితీ రాజ్‌శాఖ అధికారులు, వైసిపి నాయకులు రెండు రోజులుగా పరిశీలిస్తున్నారు. వైసిపి నాయకులు సిపి.సుబ్బిరెడ్డి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి సహాయ సహకారాలతో రూ.50లక్షల నిధులతో ఈ హాలు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణ పనులను పంచాయితీరాజ్ శాఖ డిఈ విజయమోహన్, ఏఈ నిరంజన్‌రెడ్డి, ఇంజనీర్ అసిస్టెంట్లు జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధుకర్‌రెడ్డి, వైసిపి నాయకులు జంబుగానిపల్లె సుబ్బరామిరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, ఉతప్ప పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచితంగా బట్టలు పంపిణీ

**రామసముద్రం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



మండలంలోని జడ్పిహైస్కూల్‌లో పేద విద్యార్థులకు ఉచిత బట్టలు హెచ్ఎం విష్ణుప్రియ ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. ఈ బట్టలు ఎవరెస్ట్ సంస్థచే 80 మంది పేద విద్యార్థులకు నూతన దస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో మణికంఠ, పీడి చంద్రశేఖర్, ఉపాధ్యాయుణీలు నాగ రత్న, శ్రీలత, ఉపాధ్యాయులు, చంద్రశేఖర్‌అజాద్ పాల్గొన్నారు.

## అన్నదమ్ముల ఘర్షణలో నలుగురు అరెస్టు

**పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**

పిటిఎం మండలంలోని పట్టెంవాండ్లపల్లె మొరుసుపల్లెలో ఆస్తి విషయమై అన్నదమ్ముల ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో పాల్గొన్న నలుగురు అరెస్టు అయినట్లు పోలీసులు తెలిపారు. ఆస్తి విషయమై ఈనెల 9న జరిగిన ఘర్షణలో శివరామిరెడ్డి తీవ్రంగా గాయపడడంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈకేసుకు సంబంధించిన శ్రీనివాసులురెడ్డి, చిన్నరెడ్డప్ప, భయ్యారెడ్డి, కాంతమ్మలను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ మధు రామచంద్రుడు తెలిపారు.

## కురబలకోటలో మలేరియా అధికారి పర్యటన

**కురబలకోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



అన్నమయ్య జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ మండలంలో పర్యటించి 104వాహనం సేవలు అమలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెట్టు పంచాయితీ ఎలగలపల్లెలో ప్రజలను దోమకాటు వల్ల వ్యాపించే మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులపై అవగాహన తెచ్చారు. కార్యక్రమంలో సిహెచ్ఓ జయంద్ర కుమార్, పర్యవేక్షకురాలు రాణి, ఎంఎల్ హెచ్‌పి భారతి, చింతమాకు పల్లె సచివాలయం సెక్రటరి రెహనాఆ, మహిళా ఆరోగ్యకార్యకర్త రాధ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎపిజిఇఎ కార్యవర్గం ఎన్నిక

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసో సియేషన్ ప్రెసిడెంట్‌గా ఇస్మాయల్, సెక్రటరిగా ఎం.మనోజ్, ట్రెజరర్‌గా ఎస్.సరోజమ్మ, వైస్ ప్రెసిడెంట్‌గా వై.రఘునాథ్‌రెడ్డి, ఎం.మురళీకృష్ణ, కిరణ్‌కుమార్, ఎం.గుణవతి, ఎస్ఎస్ దాస్, కె.అనిత, జాయింట్ సెక్రటరిగా, పి.అనసూయ, సిద్విక్, సుబ్బరాజు, ఎన్.అన్నపూర్ణ, కె.భాస్కర్, ఎస్.ఇమ్‌రోజులు ఎన్నుకొన్నట్లు ఆ కార్యవర్గం తెలిపింది. ఎపిజిఇఎ ప్రెసిడెంట్ శ్రీనివాసులరెడ్డి, కడప రమేష్ ఆధ్వర్యంలో రైల్వేకోడూరు తాలుకా సంఘంను ఎన్నుకొన్నట్లు వారు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కలికిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



పరిసరాల పరిశుభ్రతతోనే మనిషికి సంపూర్ణ ఆరోగ్యమని జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పివి.సత్య నారాయణ అన్నారు. జేఎన్‌టియు కళా శాలలో గురువారం ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అపర్ణ క్లీన్ ఇండియా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల పరిసరాలను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుభాస్, అధ్యాపకులు నాగప్రసాద్‌నాయుడు, నీరజ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దువ్వూరులో భారీ వర్షం

**దువ్వూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో గురువారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమయం అయ్యాయి. వర్షం సాయంత్రం నుంచి పడుతూ ఉంది. దీంతో వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో దువ్వూరు–ప్రొద్దుటూరు రహదారి పంచాయతీ సమీపంలో వర్షపు నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. చాగలమర్రి నుంచి ప్రొద్దుటూరు వెళ్లే రహదారిలో ఉన్న వంకలు అడ్డగించడంతో ప్రొద్దుటూరు డిపో ఆర్టీసీ బస్సులను దువ్వూరు మీదుగా ప్రొద్దుగూరుకు తిప్పుతున్నారు. గత 3 రోజులుగా వర్షాలు రావడంతో రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయి.

## మైలవరం నుంచి ప్రవాహాలు..

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

పెన్నానది పరివాహక ప్రాంతంలో భారీ పరివాహక వర్షపు నీటి ప్రవాహం కారణంగా గండికోట రిజర్వాయర్ నుంచి మైలవరం రిజర్వాయర్‌కు 15వేల క్యూసెక్కుల వరకు ఇన్‌ఫ్లో పెరుగుతోంది. ఉన్నతాధికారుల సూచనల మేరకు గురువారం రాత్రి 11 గంటలకు పెన్నానదికి 9200 క్యూసెక్కుల నుంచి క్రమంగా 15వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం పెరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. నేటి ఉదయానికి ఈ ఔట్ ఫ్లో 20వేల క్యూసెక్కుల పెరగవచ్చు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**– ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి**

**బి.కొత్తకోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. గురువారం బి.కొత్తకోట నగర పంచాయితీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కాలనీలో రూ.5లక్షలతో చేపట్టిన తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభిం చారు. సచివాలయాన్ని తనిఖీ చేశారు. ప్రజల నుండి వచ్చే సమస్యలను సత్వరం పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, సంక్షేమ పథకా లను నేరుగా ప్రతి ఇంటికి అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తిరుమల అమర్‌నాథ్, మాజీ ఎంపిపీ ఖలీల్‌అహ్మద్, హౌస్‌బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కంచి బలరాంరెడ్డి, గుడిపల్లి రఘునాథ్‌రెడ్డి, బీరంగి సర్పంచ్ రమణ, వైసీపీ నాయకులు రమేష్‌రెడ్డి, నక్కా మహేష్, మధు, సల్మాన్ పాల్గొన్నారు.

## మంత్రి నాగార్జునకు వినతిపత్రం ఇచ్చిన బేడా బుడగ జంగం నాయకులు

**కడప కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



బేడా బుడగ జంగం కులాలకు చెందిన విద్యార్థులకు ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునను వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పస్తం అంజి విజ్ఞప్తి చేశారు. గురువారం కడప స్టేట్ గెస్ట్ హౌస్‌లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునను కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజి మాట్లాడుతూ తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో బేడ బుడగ జంగం కులాల వారికి ఎస్సీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని, ఏపీలో మాత్రం ఎస్సీ కుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి జేసీ శర్మ కమిషను వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బేడ బుడగజంగం కులాల వారు జీవనం కొనసాగిస్తున్నారని జేసీ శర్మ కమిషన్ రిపోర్టు ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిం దన్నారు. కనుక ఎస్సీ సర్టిఫికెట్లు బేడ బుడగం జంగం కులాల వారికి మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరినట్లు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, సోషల్‌వెల్ఫేర్ ఛైర్మన్ పులిసునీల్, వైసీపీ నాయకులు చిగురుపాటి త్యాగరాజు, సీహెచ్ వినోద్‌కుమార్, లక్షుమయ్య పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరించిన సుభాన్ బాషా

**కడప కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



ఈనెల 15వ తేదీ శనివారం రాత్రి 10 గంటలకు ఎన్టీఆర్ సర్కిల్‌లో జరిగే జష్న్ ఏ మిలాద్ ఉన్ నబి నాతియా మెహిఫిల్ కార్యక్రమం విజయవంతం చేయాలని వైసీపీ నాయకులు సుభాన్ బాషా, సుల్తాన్ బాబాలు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం ఎన్టీఆర్ సర్కిల్‌లో నాతియా మెహిఫిల్ కార్యక్రమానికి సంబంధించి ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా నిర్వహించే నాతియా మెహిఫిల్ కార్యక్రమాన్ని కొన్ని ఏళ్లుగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. మత గురువులు, పెద్ద దర్గా పీఠాధిపతి ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆదివారం బార్బీ అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని భాగస్వాములు కావాలని నగర వాసులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉస్మాన్ ఖాన్, రఫీ, ఉద్దీన్, మహ్మద్, రియాజ్ షబ్బీర్, కాజామొహిద్దీన్, సాదిక్ బాబు, మన్సూర్ అలీ పాల్గొన్నారు.

## పంచాయతి కార్మికులకు కనీస వేతనం 20 వేలు ఇవ్వాలి

**నందలూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త**

గ్రామ పంచాయతి స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనం 20 వేలు ఇవ్వాలని గ్రామ పంచాయతి కార్మికుల సంఘం(సిఐటియు) అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.రామాంజులు పేర్కొన్నారు. గురువారం స్థానిక పంచాయతి కార్యాలయం వద్ద జరిగిన వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లాకు విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులలో 10.56 కోట్లు నిధులను వెంటనే నిత్యం గ్రామ పంచాయతి అభివృద్ధికి తోడ్పడే కార్మికులకు దాదాపు 8 నుండి 14 నెలల్లో పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని అలా చెల్లించనిచో డిపిఒ కార్యాలయం వద్ద జిల్లాలోని వేలాదిమంది కార్మికులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. కనీస వేతనం 20 వేలు, ఇఎస్ఐ, పిఎఫ్, నాణ్యమైన పనిముట్లు, సంక్షేమ పథకాలు అమలు, యూనిఫాం, మా స్కులు, గ్లౌసులతో పాటు ప్రతినెలా సకాలంలో వేతనాలను అందివ్వాలని వారు డిమాండ్ చేశారు.

## మైలవరం మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం

**జమ్మలమడుగు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



మైలవరం మండలం పరిధిలోని నక్కోనిపల్లె, బాబూసానిపల్లె గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి నివాలసన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంత కం చేసిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు అంద జేశారు. పలువురు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు ప్రత్యేక చికిత్సలు

**– అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో శైలజ**

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



ఎయిడ్స్, టీబీ వ్యాధిగ్రస్థులకు ప్రతి బుధవారం ప్రత్యేక చికిత్సలు నిర్వహించాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో శైలజ పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డి పల్లె కమ్యూనిటీ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ టెక్నీషియన్ గది, ఎక్స్‌రే గది, ఓపీ రికార్డును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రథమంలోని జబ్బు నయమయ్యేటట్లు చికిత్సలు నిర్వహించాలని డాక్టర్లకు సూచించారు. క్షయ ఎయిడ్స్ వ్యాధి గ్రస్థ లను పరీక్షించి తగు మందులు జాగ్రత్తలు, సూచనలు ఇవ్వాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్థులకు మంచి పోషకాహారం కోసం నెలకు రూ.500 వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెం డెంట్ సతీష్‌కుమార్, డా.నీలోఫరి బేగం, జీవన్‌కుమార్, కీర్తిరెడ్డి, సుభాషిని, తేజశ్రీ, ఎల్లి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైవీయూలో రహదారుల పరిశీలన

**కడప వైవీయూ అక్టోబర్ 13, ప్రభాతవార్త**



యోగి వేమన విశ్వవిద్యాలయంలో నూతన రహదారులను ఉపకులపతి ఆచార్య మునగల సూర్య కళావతి పరిశీలించారు. విశ్వవిద్యాలయంలో అంతర్గత రహదారులు నూతన నిర్మాణాలను చూశారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంజనీర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఉపకులపతి వెంట విశ్వవిద్యాలయం కులసచివులు ఆచార్య దుర్భాక విజయ రాఘవ ప్రసాద్, ప్రధానాచార్యులు కె.కృష్ణా రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

## అయ్యప్పస్వామి నామస్మరణతో మారు మోగిన సామాధి గుట్టపల్లె

**కలికిరి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



మండలంలోని సామాధి గుట్టపల్లెలో అయ్యప్పస్వామి భక్తులు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పంచాయితీ చుట్టుప్రకల నుంచి కాకుండా వివిధ మండలాల నుంచి 500మందికిపైగా స్వామి భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. దీంతో గ్రామం మొత్తం అయ్యప్పస్వామి నామస్మరణ తో మారు మోగింది. మహిళా భక్తులు స్వాముకు పూజలు నిర్వహించారు. పడిపూజకు హాజరైన భక్తులకు ఐసిడిఎస్ కార్యాలయంలో విధులునిర్వహించి నాగరాజు, సామాధిగుట్టపల్లె గురుస్వాములు ప్రతాప్, కాశిరవి, శ్రీనివాసులు పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పడిపూజ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది

## వంతెన ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగించాలి

**– ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చిన భూపేష్‌రెడ్డి**

**జమ్మలమడుగు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులును గురువారం తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి కలిసి జమ్మలమడుగు–ముద్దనూరు ప్రధాన రహదారిలో ఉన్న పెన్నానది వంతెన తెగిపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తెచ్చి త్వరితగతిన పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ వంతెన తెగిపోవడంతో ముద్దనూరు వైపున గల గూడెం చెరువు, రాజీవ్‌నగర్ కాలనీ, పొన్నతోట, నర్సోజీ కొట్టాల, అనంతగిరి, అంబవరం, పి.బొమ్మేపల్లి, గండికోట, జి.కొట్టాలపల్లి, సున్నపురాళ్ల పల్లె, పెద్దదండ్లూరు, కొత్తగుంటపల్లె, చిటిమిల చింతల గ్రామాల ప్రజలు పూర్తిగా ఇబ్బందులు పడుతున్నారు. వంతెన నిర్మించక పోవడంతో ఈ గ్రామాల ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా త్వరిత గతిన వంతెన పూర్తి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి కొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నతోట శ్రీనివాసులు, రాయల్ కిరణ్, జిల్లా ముస్లిం మైనార్టీ కార్యదర్శి రఫీ, కడప పార్లమెంటు రైతు సంఘం అధ్యక్షులు మల్లికార్జున, చిన్న, నవీన్, రాయల్, బూసిరెడ్డి, కొండారెడ్డి, మల్లారెడ్డి, మద్దకం భాస్కర్, రాజా రెడ్డి, వెంకట కృష్ణ, అలీ, నెల్సన్‌కుమార్, మహబూబ్‌బాషా, సుధీర్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌పీ జాతీయ మహాసభను జయప్రదం చేయండి

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



దేశ రాజధాని ఢిల్లీలో నవంబరు 11, 12, 13 తేదీల్లో రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభలు జరగనున్న నేపథ్యంలో ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆర్ఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, కళ్యాణ్ కోరారు. కడప నగరంలోని ఆర్ఎస్‌పీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా దేశ ప్రజలు ప్రభుత్వం సంపదను కాపాడుకుంటూ వస్తున్న నేపథ్యంలో 2014, 19వ సంవత్సరంలో మేకిన్ ఇండియా మేడిన్ ఇండియా అంటూ అధికారంలోకి వచ్చిన బీజేపీ మోదీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక సంస్కరణలను తీసుకొచ్చి భారత దేశ ఆర్థిక వ్యవస్థను వంద సంవత్సరాల వెనక్కి నెట్టేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి బ్రిటీష్‌వారి పరిపాలనకు ఏమీ తీసిపోకుండా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ పోతున్న నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక సంస్కరణలను తిప్పి కొట్టాల్సిన అవసరం దేశ ప్రజానీకంపై ఉందని దేశ భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు ఏపీ నుంచి 10 మంది ప్రతి నిధులు పాల్గొంటున్నామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నయ్య, అయ్యన్న, ప్రసాద్, నరసింహారావు, సురేష్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపు మానుకోవాలి

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని తొలగించాలనే ఆలోచన విరమించుకోవాలని సీపీఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ డిమాండ్ చేశారు. గురువారం కడప నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, యూనివర్సిటీల్లో దాదాపు లక్ష మందికి పైగా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ ఉద్యోగాలు ఎప్పుడైనా రెగ్యులర్ అవుతాయనే ఆశతో కొనసాగుతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల్లో పోస్టుల్లో నియామకాలు చేపట్టి నప్పుడే కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు కొనసాగుతున్నారన్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. కానీ సచివాలయ వ్యవస్థ ఏర్పడి నప్పుడే అప్పటికే పని చేస్తున్న సిబ్బందిని సచివాలయంలో కలిపి అదనపు సిబ్బంది కోసం నియామకాలు చేపట్టి ఉంటే ఈ ఇబ్బంది ఉండేది కాదని ఆయన అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ప్రభుత్వం భావిస్తున్నట్లుగా అదనంగా ఉన్న కాంట్రాక్టు సిబ్బందిని ఇతర సేవల్లోకి వినియోగించి వారందరినీ కొనసాగేలలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని తొలగించే ప్రయత్నాలు మానుకొని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రారెడ్డి, నగర కమిటీ సభ్యులు ఓబులేసు పాల్గొన్నారు.

## సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం : ఎస్ఈ

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



డయల్ యువర్ ఎస్ఈలో వచ్చిన విద్యుత్తు సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామని ఎస్ఈ మునిశంకరయ్య అన్నారు. స్థానిక విద్యుత్తు భవన్‌లోని ఎస్ఈ చాంబర్‌లో గురువారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి ఏడు సమస్యలు వచ్చినట్లు ఆయన తెలిపారు. కడప, కాశినాయన, ఖాజీపేట, చెన్నూరు, ప్రొద్దుటూరు, కమలాపురం, పులివెందుల నుంచి విద్యుత్తు వినియోగదారులు సమస్యలు ఫోన్ ద్వారా తెలుపుకున్నారన్నారు. అందులో లైన్‌కు సంబంధించి 2, బిల్లులు 1, వ్యవసాయ సర్వీసులు 1, ఇతర సమస్యలు 3 కలిపి 7 సమస్యలు వచ్చాయన్నారు. ఈ సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని ఎస్ఈ పేర్కొన్నారు. కార్యక్రమంలో కడప సీఎస్సీ-1 డీఈఈపీ సుబ్రమణ్యం, ఈఈ టెక్నికల్ జీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ డీఐ పోస్టులు భర్తీ చేయండి

**– ఉప ముఖ్యమంత్రి అంజాద్‌ను కోరిన రూటా నాయకులు**

**కడప ఏడురోడ్లు, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ డీఐ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదయతుల్లా గురువారం ఉదయం ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాను కోరారు. ఈ సందర్భంగా హిదయతుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉర్దూ పాఠశాలల అభివృద్ధి, పర్యవేక్షణలో ఉర్దూ ఉప తనిఖీ అధికారుల పాత్ర కీలకమని రాష్ట్రంలో దాదాపు అన్ని జిల్లాల్లో ఉర్దూ డీఐ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే భర్తీ చేయాలని కోరారు. విద్యాశాఖ మంత్రితో మాట్లాడి త్వరగా భర్తీ చేసేందుకు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మహ్మద్ అయూబ్, రాష్ట్ర ఉర్దూ అధ్యాపకుల విభాగం కార్యదర్శి సయ్యద్ వసీవుల్లా సాహెబ్, ఆర్థిక కార్యదర్శి ఫైజుల్లా, డైరీ కమిటీ ఛైర్మన్ హాజీ హకీం సాహెబ్, కోఛైర్మన్ సయ్యద్ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో కార్మికుడు మృతి

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**



పాముకాటుతో ఓ భవన కార్మికుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘ టన గురువారం మదనపల్లె మండలంలో చోటు చేసుకొంది. మండలంలోని సిటిఎం పంచాయితీ గొల్లపల్లెకుమిట్టకుచెందిన బాలాజి(45)భవన కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఇతను భార్య సిద్దమ్మ, ఇద్దరు పిల్లలు కలరు. గ్రామ సమీపం లోని చెరువులో పశువుల కోసం గడ్డి కోస్తుండగా పాము కాటేసింది. దీంతో స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్సలు చేస్తుండగా పరిస్థితి విషమిం చడంతో మృతి చెందాడు. ఈయన మృతితో గొల్లపల్లెమిట్టలో విషాదచాయాలు అలుముకొన్నాయి. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డ్వాక్రా సంఘాలలో ఎలాంటి అవినీతికి పాల్పడలేదు

**టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన డ్వాక్రా సంఘాల సమాఖ్యలో ఆర్ పి లలిత ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, సాక్షాధారాలతో నిరూపిస్తే తాను డబ్బు చెల్లించేందుకు సిద్ధమేనని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వెల్లడిం చారు గురువారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఆర్ పి లలిత డ్వాక్రా సంఘాల మహిళల సొమ్ము కాజేస్తూ తమకు లెక్కలు చెప్పడం లేదని ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. కేవలం ఆర్ పి లలిత తల్లి బోగాల లక్ష్మీనారాయణమ్మ వైసీపీ నుండి టిడిపిలో చేరి అధికార పక్ష నాయకుల అరాచకాలను ప్రశ్నిస్తుందన్న కారణంతో ఆమె కూతురు డ్వాక్రా సంఘాలలో అవినీతికి పాల్పడిందని బురదల్లే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆమె గత సంవత్సర కాలంగా టిడిపిలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా పనిచేస్తుందన్నారు మిగిలిన రెండేళ్ల కాలంలో వైసీపీలో క్రియాశీలక కార్యకర్తగా ఎమ్మెల్యే రాచమల్లు వెంట నడిచిన సంగతి గుర్తు చేశారు ఆ రెండేళ్ల కాలంలో లేని అవినీతి ఈ సంవత్సర కాలంలోనే బయటపడిందని ఆయన ప్రశ్నించారు. ఆర్ పి లలిత ఎలాంటి అవినీతికి పాల్పడలేదని తెలిపారు అలా ఏదైనా సాక్షాధారాలతో అవినీతిని నిరూపిస్తే తాను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు భోగాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలో మహిళల సొమ్మును ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. ఇది కేవలం తమ కుటుంబం వైసిపి నాయకుల కుట్రగా ఆమె అభివర్ణించారు ఇలాంటి కుట్రలకు భయపడేది లేదని ఆమె తెలిపారు ఈ సమావేశంలో ఆర్పి లలిత పాల్గొన్నారు.

## 12వ వార్డు ప్రజల ఆదరణ మరువలేనిది : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీలు అంటే తనకు ప్రత్యేక అభిమానమని 12 వ వార్డులో రెండు రోజులు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో తనకు ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజల ఆదరణ ఎప్పటికీ మరువలేనిదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ది తీరుతెన్ను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసిందని పేర్కొన్నారు వైఎస్ఆర్ కుటుంబం పై అత్యంత ప్రేమ కలిగి ఉంటారని ముస్లింలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి వై శౌరి సుభాష్ రెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్ట బాలాజీ ఇర్ఫాన్ భాష షేక్ జిలాన్ కమల్ భాష బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు రసపుత్ర రజని ఉప్పర మురళి నాగలక్ష్మి నరసింహారావు టౌన్ బ్యాంక్ అధ్యక్షులు కుమార్ రెడ్డి ఉపాధ్యక్షులు అక్రమ మహమ్మద్ గౌస్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్‌రెడ్డి యువనేత ద్వార్శల గురునాథరెడ్డి ఆచారి కాలనీ శివారెడ్డి పాల్గొన్నారు.

## విద్యే పిల్లల భవిష్యత్తుకు బంగారుబాట : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ఉన్నత విద్యను అభ్యసించడమే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక మోడంపల్లి వీధిలోని ఎస్ బి ఎం ఎస్ పాఠ శాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటినుండే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు ప్రస్తుత పరిస్థితులలో విద్య విద్యార్థులకు బంగారు బాట వేస్తుందన్నారు సమాజంలో కంప్యూటర్ విజ్ఞానం విద్యార్థులకు చాలా అవసరం ఉందన్నారు. పదిమంది మనుషులు చేసే పని ఒక కంప్యూటర్ చేస్తుందన్నారు ఇప్పటినుండి ఎంతో కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ సమావేశంలో కరస్పాండెంట్ అహమ్మద్ హుస్సేన్ కౌన్సిలర్లు ఘర్షపాటి లక్ష్మీదేవి కంకర గౌస్ ఖలీలుల్లా వైసిపి నాయకులు వడ్ల దాదా పీర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం వైపు నిలవాలని విజ్ఞప్తి

**లింగాపురం ప్లాట్ల యజమానులు**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు మండల పరిధిలోని లింగాపురం గ్రామ సమీపాన గత కొన్నేళ్ల క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారి సగల శివప్రసాద్ వేసిన వెంచర్లో సుమారు 200 మంది ప్లాట్లను కొనుగోలు చేశామని ఆ స్థలాలను మాకు ఇప్పించి న్యాయం వైపు నిలవాలని స్థలాల యజమానులు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు గురువారం స్థానిక వస్త్ర భారతి అసోసియేషన్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ స్థలాలను చదును చేసుకునేందుకు కొంతమంది అడుగుతున్న నేపథ్యంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. కలెక్టర్ ఆశ్రయించగా స్థానిక రెవెన్యూ అధికారులను పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు ఈ క్రమంలో ఏ ప్రసాద్ రెడ్డి ఈ స్థలాలపై స్థానిక తహసిల్దార్‌ను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ స్థలము పక్కా ప్రైవేటు స్థలమే అని రెవెన్యూ అధికారులు నిర్ధారించిన ఎమ్మెల్యే రాచమల్లు చొరవ తీసుకొని ఆ ప్లాట్లను యజమానులకు దక్కే విధంగా కృషి చేశారన్నారు ఈ సందర్భంగా ఆయనకు యజమానుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ వైపు చట్ట ప్రకారం తమవైపు న్యాయం ఉందన్నారు. సమావేశంలో ప్లాట్ల యజమానులు సగల చంద్రశేఖర్ దొంతు రమేష్ పల్లా నాగమయ్య గురు స్వామి పులిచెర్ల గురప్ప శ్రీనివాసుల రెడ్డి దొంతు నగేష్ దొంతు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హతమార్చిన భార్య అరెస్టు

**– హత్యకు ఉపయోగించిన రోకలిబండ స్వాధీనం**

**కడప క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:**



భర్త మద్యం సేవించి వేధింపులకు గురి చేస్తున్నాడని భర్త సుబ్బనరసయ్యను హతమార్చిన అతని భార్య పోలూరు సుజాతను గురువారం అరెస్టు చేసి అమె వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రోకలి బండను స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు. కడప నగరంలోని శ్రీకృష్ణదేవరాయ కాలనీలో ఈనెల 11వ తేదీ తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతంలో సుబ్బనరసయ్య అనే వ్యక్తిని అతని భార్య పోలూరు సుజాత హత్య చేసినట్లు సమాచారం రావడంతో సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించగా ఆమె భర్త మద్యం సేవించి గొడవ పడుతుండడంతో భార్య సుజాత అతని వేధింపులు తాళలేక హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందన్నారు. శ్రీకృష్ణదేవరాయకాలనీకి చెందిన సుజాతకు సిద్దవటం మండలం, పొన్నోలు, కొత్తపల్లె, చలమారెడ్డి కొట్టాలకు చెందిన సుబ్బనరసయ్యతో వివాహం అయింది. వీరికి పిల్లలు ఉన్నారు. అయితే సుబ్బనరసయ్య కూలి పనులు చేస్తూ మద్యం సేవిస్తూ భార్యతో తరచూ గొడవపడుతుండేవాడు. ఈ నేపథ్యంలో ఆమె భర్తతో గొడవపడి శ్రీకృష్ణదేవరాయకాలనీలోని తన అన్న ఇంటికి వచ్చింది. భర్త ఈనెల 11వ తేదీన అక్కడికి వచ్చి భార్య ఇంటికి రావాలని భార్యతో గొడవ పడ్డాడు. దీంతో ఇరువురి మధ్య మాటా మాటా పెరిగి భర్తను వదిలించుకోవాలనే రోకలి బండతో హత్య చేసింది. అప్పటి నుంచి ఆమె పరారీలో ఉండగా రాబడిన సమాచారం మేరకు కడప డీఎస్పీ వెంకట సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఎస్సై రోషన్ సిబ్బంది ఈనెల 12వ తేదీ చిన్నచౌకు పాత బైపాస్ సర్కిల్ వద్ద అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఈమెపై హత్య కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

## టీడీపీ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం

**కడప వైద్య విభాగం, అక్టోబరు 13, ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు కార్యక్రమం బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలో టీడీపీ పార్లమెంటు బీసీ సాధికార సమితి కన్వీనర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, టీడీపీ కడప ఇన్‌చార్జి అమీర్‌బాబు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఓటర్ల నమోదు కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, టీడీపీ నాయకులు జయ కుమార్, సుబ్బరాయుడు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులే - విద్యా శాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి**

**కాశినాయన, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



మండలంలోని కోడిగుడ్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ జోన్ పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు కడప ఉప విద్యా శాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. విద్యా రంగంలో అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని, ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు సాంబశివా రెడ్డి మాట్లాడుతూ ఎంతో బాధ్యతతో వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు తగిన గౌరవం ఇవ్వడం సమంజసం అన్నారు. మండల విద్యా శాఖ అధికారి రఘురామి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులదేనని, ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేస్తే ప్రభుత్వం నుండి అవార్డులు పొందవచ్చని పోరుమామిళ్ళ జోన్ పరిధిలోని 11 మంది రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందారని, అందులో కోడిగుడ్లపా డు పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్ళిన తెలుగు ఉపాధ్యా యులు రోశిరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సుమంత్‌లను సన్మానించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాషిణి, బాల అంకిరెడ్డి, కవిత, సౌజన్య, కొండిశెట్టి, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**-మేనేజర్ కె.మంజుల**



**రామాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలను ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవా లని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కె.మంజుల తెలిపారు. మండలంలోని రా చపల్లె గ్రామం వడ్డెపల్లెలో గురువారం ఆర్థిక సాంకేతిక, అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలతో సమావేశం నిర్వహించారు. ప్రజలు తప్పకుం డా పిఎంజెజెడివై ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం 436, ప్రధానమంత్రి జీవన భీమా యోజన 20, ఏపివై మొబైల్ బ్యాంకింక్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ భీమా యోజనకు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో డిపాజిట్‌లకై అన్ని బ్యాంక్‌ల కన్నా అధిక వడ్డీని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. డిపాజిట్‌లకై నెలవారి వడ్డీ కాని, సంవత్సరిక వడ్డీ కాని అందించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏపిజిపి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ జ్యోతి ప్రకాష్, బ్యాంక్ బిసిలు, ప్రజలు, డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.

## రెండో రోజు 513 మందికి అడ్మిషన్లు

**వేంపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌లో రెండో రోజు గురువారం 570మంది విద్యార్థులకు గాను 513 మందికి ప్రవేశాలు కల్పించినట్లు ఆర్జీయూకేటీ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ చెంచురెడ్డి తెలిపారు. కౌన్సిలర్ ప్రక్రియను డైరెక్టరు సంధ్యారాణితో కలిసి ఆయన పరిశీలించారు. ఈనెల 15వ తేదీ వరకు అడ్మిషన్లు కొనసాగుతాయన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచస్థాయిలో ఇంజినీర్లుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ గంగిరెడ్డి, పరిపాలనాధికారి జిలానిబాషా, అకాడమిక్ డీన్ రత్నకుమారి, అసోసియేట్ డీన్ రోజర్‌బిన్ని, భానుమూర్తి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో అగ్రగామి ఆంధ్రప్రదేశ్

**జగనన్న లక్ష్యం అదే : ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు**

**రైల్వేకోడూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ నందు అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం అగ్రగామిగా పనిచేస్తున్నదని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని విపిఆర్ కండ్రిక పంచాయతి నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాని ్న నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర ్పంచ్ రమేష్‌వర్మ, విపిఆర్ కండ్రిక సొసైటీ ఛైర్మన్ సుదర్శన్‌రాజు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఘన స్వాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరమట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నందు అగ్రగామిగా వైసిపి ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలోని నిరుపేద గ్రామ ప్రజలు కూడ అభివృద్ధిలో భాగస్వాములం అంటూ భారీ నినాదాలతో పలుకుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, ముప్పాల హేమనవర్మ, నాగేంద్ర, అధికారులు తహశిల్దారు రామ్మోహన్, ఎంపిడిఒ నాగార్జున, ఎపిఒ ఉమామహేశ్వర్‌రావు, పంచాయతిరాజ్ ఎఇ బాషా, క్షత్రియ సంఘం నాయకులు సుధాకర్‌రాజు, సుబ్బరామరాజు, ఎన్‌ఎస్‌ఆర్‌తో పాటు వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**రాజంపేట అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త**

రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాను జెకెసి కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునన్నారు. 20కి పైగా కంపెనీలు, అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు. అలాగే జాబ్‌మేళాలో పాల్గొనేవారు పదో తరగతి మార్కుల జాబితా ఇతర అర్హత సర్టిఫికెట్‌లు, బయోడేటా, ఆధార్, 3 పాస్‌పోర్టుసైజు ఫొటోలు, 3 సెట్‌లు వెంట తీసుకురావాలని కోరారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కూడ జాబ్‌మేళాలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకొంటుందని తెలిపారు. కియా మోటార్స్, అరబిందోశర్మ, అమరరాజా బ్యాటరీస్, టాటా ఎల క్ట్రానిక్స్ తదితర ప్రముఖ సంస్థలు కూడ పాలొ ్గంటాయన్నారు. జాబ్‌మేళాలలో పదో తరగతి నుంచి ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసి, ఎంఎస్సి ఆర్గానిక్ కెమిస్ట్రి పూర్తి చేసిన అభ్యర్థులు కూడ పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నమయ్య జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దీప్తి, నైపుణ్యాభివృద్ధి సంస్థ అన్నమయ్య జిల్లా అధికారి బి.హరిక్రిష్ణలు కోరారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయిన గురుకుల విద్యార్థులు

**రామాపురం.అక్టోబర్ 13 ప్రభాతవార్త**



ఈ నెల 21వ తేదీన రాష్ట్ర స్థాయిలో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు క్రీడా మైదానం నందు జరుగుతున్న క్రీడా పోటీలకు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బాలయోగి గురుకుల పాఠశాల నుంచి 5 మంది విద్యార్థులు క్రీడా పోటీలకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 11, 12న కడప జిల్లా ప్రొద్దుటూరులో జిల్లా స్థాయి పరుగు పందెంలో రామాపురం గురుకుల పాఠశాలలో జరుగుతున్న అండర్ 14, 16, 18, 20 పరుగు పందెంలో పాల్గొనడం జరిగిందన్నారు. అండర్ 14లో కెపి చంద్రమౌళి, వి.సాయిప్రతాప్, లాంగ్ జంప్‌లో మెడల్ సాధించారు. అండర్ 16లో 800 మీటర్‌ల పరుగుపందెంలో మల్లిఖార్జున చందు 2కిలోమీటర్‌ల పరుగు పందెంలో రాణించారన్నారు. అండర్ 18లో రాయచోటిలో 5 కిలోమీటర్‌ల శ్యామ్‌ప్రసాద్, సందీప్ నాయక్ విజేతలుగా రాణించారన్నారు. సుమంత్, క్రిష్ణసాగర్, సందీప్ నాయక్, 100 మీటర్‌లలో, అలాగ్ సుమంత్ కుమార్, లాంగ్ జంప్‌లో మనోజ్ కుమార్‌లు సాధించారన్నారు. వీరు రాష్ట్ర స్థాయి పరుగు పందేలకు ఎంపికయిన చందు, మల్లిఖార్జున, శ్యామ్ ప్రసాద్, సుమంత్‌కుమార్, క్రిష్ణసాగర్, మనోజ్‌లు పరుగు పందేలకు ఎంపికయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంంలో పిడి నీలకంఠేశ్వర్ రావ్, పీఈటి సురేంద్ర, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## ప్రేమాలయంలో అన్నదాన కార్యక్రమం

**రామాపురం.అక్టోబర్ 13 ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో చప్పిడి రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా హైమావతి ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండపల్లె ప్రేమాలయం వృద్ధాశ్రమం నందు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లయన్స్ అధ్యక్షలు మహమ్మద్, లయన్ హరినాధ రెడ్డి, మాజీ అధ్యక్షులు చాన్‌బాష తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం గొప్ప పుణ్య కార్యక్రమమని ప్రజలుకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేయాలన్నారు. పేద ప్రజలకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చిన గొప్ప వరమన్నారు. అనంతరం దాత హైమావతి మాట్లాడుతూ నా భర్త రంగారెడ్డి వర్ధంతి పురస్కరించుకుని ఆయనను స్మరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే గొప్ప సంకల్పంతో ప్రేమాలయం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుమారులు మహేందర్ రెడ్డి, కోడలు స్వరూప, రాణి, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## స్ఫూర్తిదాయకంగా పోలీసు శాఖ

**కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**





పట్టణంలో రెండు రోజుల క్రితం విలువైన నగలతో కూడిన బ్యాగును పోగొట్టుకున్న మహిళకు కేవలం గంట వ్యవధిలోనే బ్యాగును బాధితురాలికి అందజేయడంలో కీలక పాత్ర పోషించిన కానిస్టేబుళ్ళు రామకృష్ణ, ఓబులేసులను జిల్లా ఎస్పీ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ళకు ప్రశంసా పత్రాలు అందించి, పోలీసుశాఖ ప్రతిష్ఠను మరింత ఇనుమడింప చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ తుషార్ డూడి పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలుకి చేయూత

**బద్వేలు అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



బద్వేలు పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో నివాసం ఉంటున్న ఓ మహిళకు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ వారి నెలసరి మందులకు కూడా ఆర్థిక స్థోమత లేకపోవడంతో అక్టోబరు నెల మందులకు గాను 6 వేల రూపాయలు పత్తి పద్మావతమ్మ, కుమారుడు అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ పత్తి నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కేన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న మహిళకు గతంలో ఆర్యవైశ్య కుటుంబం ద్వారా సుమారు 2 లక్షల రూపాయలు పలువురి సహకారంతో విరాళాలు రాబట్టి ఆమెకు మెరుగైన వైద్య సేవలకు గాను సహాయ సహకారాలు అందజేశారని, అయితే నెలసరి మందులకు గాను ఆమెకు స్థోమత లేకపోవడంతో పలువురు ఆర్యవైశ్యులు ముందుకొచ్చి ప్రతి నెలా 6 వేల రూపాయలు విలువ చేసే మందులను దాతల సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. ఇటువంటి కార్యక్రమానికి ముందుకొచ్చి సహకరించిన దాతలు ప్రతిఒక్కరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిట్స్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక

**కురబలకోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతున్న ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజ నీరింగ్ విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువ రాజ్ తెలిపారు. ఈ కళాశాలలోని ఏడుగురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐటిఐ లిమిటెడ్ బెంగుళూరు ప్లాంట్ దూరవాణి నగర్‌లో 15 రోజులు పాలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు కరస్పాండెట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, విభాగాది పతులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు తొలగింపు

**పెండ్లిమర్రి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



కడప - పులివెందుల ప్రధాన రహ దారిలో రోడ్డుకు అడ్డంగా అక్రమ నిర్మా ణాలు చేపట్టడంతో పంచాయతీ కార్యదర్శి లక్ష్మిపతి, సర్పంచ్ భర్త హుసేన్ ఎట్టకే లకు ఆ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు అక్రమ నిర్మాణాలు తొలగించడంతో ప్రమాదాల నివారణకు దోహదం చేస్తాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 13ప్రభాతవార్త:**



బి.కోడూరు మండల పరిధిలో ఉన్న సైలేర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను బద్వేలు శాసన సభ్యురాలు డాక్టర్ సుధ కోరిక మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున గురువారం సందర్శించారు. గురుకుల పాఠశాలలోని వంటశాల తరగతి గదుల పరిసరాలను పరిశీలించిన అనంతరం మంత్రి భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా, నాణ్యత బాగుంటుందా, ఉపాధ్యాయులు సక్రమంగా క్లాస్‌లకు వస్తున్నారా, చదువు బాగా చెబుతున్నారా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహాలకు మెరుగైన విద్యతో పాటు అన్ని వసతులు బాగుండాలనే ఉద్దేశ్యంతో ఎక్కడా కూడా అవకతవకలు జరగకూడదనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సరిలేరు అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాలలో త్వరలోనే ప్రహరీ గోడ అదనపు గదులు తదితర సదుపాయాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క పేద విద్యార్థి ఉన్నతమైన చదువులు చదవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యార్థుల పట్ల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**-ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి.అక్టోబర్ 13 ప్రభాతవార్త**

రాయచోటి నియోజక వర్గంలోని అభివృద్ధి పనులలో వేగం పెంచాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను వైఎస్ఆర్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. గురువారం రాయచోటిలోని తన కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ సురేష్ బాబు, డిఈ వెంకటరెడ్డి, నియోజకవర్గంలోని ఏఈలతో నియోజకవర్గపరిధిలో జరుగుచున్న పంచాయతీ రాజ్ అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్న పనులుపై ఆయన మండలాల వారిగా ఆరా తీశారు. రహదారుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణాలపై ఆయన గ్రామాల వారిగా ఆరా తీశారు. అభివృద్ధి పనులు నాణ్యతగా, త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం పూర్తయిన గ్రామాలకు మంజూరయిన పనులను త్వరితగతిన ప్రారంభించాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

## సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వెలగని విద్యుత్ దీపాలు

**గుంతలమయంగా ఆసుపత్రి రహదారి**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రాత్రి సమయంలో ఆసుపత్రికి వెళ్ళాలంటే అంధకారంలో ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా బద్వేలు పట్టణంలోని అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి అయిన సీమాంక్ ఆసుపత్రికి అత్యవసర సమయంలో రోగులు వెళ్ళాలంటే విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో పాటు ఆ రహదారిన వెళ్ళాలంటే ఇటీవల పడిన కొద్దిపాటి వర్షానికి రోడ్డంతా గుంతలమయంగా మారి పాదాచారులు వెళ్ళేందుకు కూడా అనుకూలంగా లేకపోవడంతో పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి వెళ్ళే పేషెంట్లకు కనీసం రహదారి సౌకర్యం కూడా కల్పించలేదని, రాత్రి సమయంలో ఒంటరిగా వెళ్ళాలంటే భయాందోళనకు గురికావలసిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటుచేసి రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

**విద్యుత్ దీపాలు ఏర్పాటుచేస్తాం :**



సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వెలగని విద్యుత్ దీపాల మరమ్మత్తులు చేపట్టి వెంటనే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తాం. అలాగే సీమాంక్ ఆసుపత్రి నుండి మెయిన్ రోడ్డుకు వచ్చే రహదారి లో మరమ్మత్తులు చేపట్టి ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం.

**- కల్లూరు వెంకటకృష్ణా రెడ్డి, మున్సిపల్ కమీషనర్.**

## వేంపల్లె ఐటీఐలో సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోండి

**వేంపల్లె, అక్టోబరు 13, ప్రభాతవార్త :**

వేంపల్లెలోని కందుల ఓబుళరెడ్డి ఐటీఐలో 4వ విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపల్ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐలో మిగులు ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతిచ్చిందన్నారు. ఈనెల 19వ తేదీలోగా విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. ఫిట్టర్, సివిల్, వెల్డర్, ప్లంబర్ ట్రేడ్‌లలో సీట్లు ఉన్నట్లు తెలిపారు. ఇతర సమాచారం కోసం ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

## సరస్వతీ శిశు మందిరంకు రూ.1,11,111 లు విరాళం

**సేవా కార్యక్రమాలకు నిదర్శనం సురేష్ బాబు**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



పట్టణంలోని పోరుమా మిళ్ళ రోడ్‌లో ఉండే శ్రీ సర స్వతీ శిశు మందిరం అభివృద్ధి కోసం గురువారం సాయం త్రం వాసవీ ఎన్‌క్లేవ్ అపార్ట్ మెంట్ సెక్రటరి తుమ్మల పెంట సురేష్ బాబు, సతీమ ణి జయప్రదాదేవి, కుమారులు అడ్వకేట్ సాయి శరణ్, రామకృష్ణ సృజన్ కుటుంబ సభ్యులు 1,11,111 రూపాయలు విరాళానికి సరస్వతీ శిశు మందిరం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సరస్వతీ శిశు మందిరం అధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, ఆర్ఎస్ఎస్ ఖండ సంఘ్ చాలక్ రామకోటి రాజు, మదళ్ళపల్లె సత్యనారాయణ, ప్రధానాచార్యులు వెంకట శివానంద, ఉపాధ్యాయ ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ సంజీవరెడ్డితో పాటు పలువురు మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశు మందిరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కృతి, సాంప్రదాయాల గురించి ప్రత్యేకంగా విద్యార్థులకు వివరించడం జరుగుతుందని, అయితే సరస్వతీ శిశు మందిరం అభివృద్ధి కోసం తుమ్మలపెంట సురేష్‌బాబు కుటుంబ సభ్యులు ముందుకొచ్చి రూ.1,11,111లు విరాళం అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు. సమాజ సేవలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న సురేష్ బాబు లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని మరి కొంత మంది ముందుకొచ్చి సహాయ సహకారాలు అందజేయడం వలన సరస్వతీ శిశు మందిరం కూడా అభివృద్ధి చెంది విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యనందించేందుకు ముందుకు పోతామన్నారు. అనంతరం తుమ్మలపెంట సురేష్‌బాబు కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సరస్వతీ శిశు మందిరం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందుబాటులో బైజ్యూస్ పాఠాలు

**-అవకాశాల కోసం ప్రపంచంతో పోటీ పడే అవకాశం**

**సంబేపల్లె.అక్టోబర్ 13 ప్రభాతవార్త**



విద్యపరంగా ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం ఆశయంలో భాగంగా ప్రభుత్వ బడులలోనే విద్యార్థులందరికి బైజ్యూస్ పాఠాలు అందుబాటులోకి రానున్నాయని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైజ్యూస్ పాఠాలను విద్యార్థులకు అందించడానికే ప్రధానోపాధ్యాయులు తక్షణమే చర్యలు చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించిందన్నారు.అందులో భాగంగా 4నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఏఏ నంబర్‌తో స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉందో తెలుసుకుని వారి మొబల్‌నంబర్‌ను లర్నింగ్‌యాప్‌నందు నమోదు చేస్తామన్నారు.

**-మరింత ఆసక్తికరంగా తరగతి బోధన**

పాఠశాల విద్యాశాఖా వారి ఆదేశాల ప్రకారం నవంబర్ మొదటి వారం నుంచే విద్యార్థిని విద్యార్థులందరు కూడా తమ స్మార్ట్ ఫోన్‌లను పాఠశాలలకు తీసుకుని రావచ్చన్నారు. బైజ్యూస్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం వల్ల కొన్ని వేల రూపాయల విలువగల లర్నింగ్ యాప్ ప్రభుత్వ బడులలోనే విద్యార్థులందరికి వస్తుందన్నారు. బైజ్యూస్ లర్నింగ్ యాప్‌లో బోధన అత్యంత నాణ్యతగా ఉంటుందన్నారు. యానిమేషన్, బొమ్మలు, గ్రాఫ్స్ ద్వారా విద్యార్థులు పాఠ్యాంశ భావాలను మరింత సులభంగా అర్థం చేసుకోవడానికి వీలు ఉంటుందన్నారు. ఈ లర్నింగ్ యాప్ నందు మ్యాథ్స్, సైన్స్, సోసియల్, స్టడీ సర్టిఫికేట్‌లు అన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు మాధ్యమంలోను అందుబాటులో ఉంటాయన్నారు. దాని వల్ల బాషాపరమయిన ఆటంకాలు లేకుండా విద్యార్థులు సులభంగా పాఠ్యాంశాలు అవగాహన చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అవగాహన చేసుకున్న పాఠ్యాంశాలను విద్యార్థులు తరచూ సాధన చేయడానికి వీలుగా ప్రశ్నాపత్రాలు కూడా ఉంటాయన్నారు.

## అక్టోబర్ 21 నుంచి కుటుంబ వైద్యుల విధాన కార్యక్రమం

**రాయచోటి టౌన్.అక్టోబర్ 13 ప్రభాతవార్త**





రాష్ట్ర వ్యాప్తంగా ప్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ప్రారంభించడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రమయిన రాయచోటిలోని ఎన్‌జివో హోం నందు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పై నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తున్నది. అందులో భాగంగానే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పేద ప్రజలుకు వైద్య సేవలు వారి ముంగిటకే అందజేయడంలో భాగంగానే ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారని తెలిపారు. కుటుంబ వైద్యులకు శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే 104 వాహనం యొక్క రూట్ మ్యాప్ సిద్ధం చేయడం జరిగిందని ఇంకొన్ని మార్పులు చేర్పులు చేసుకుని అమలు చేస్తామని తెలిపారు. ప్రతి మండలంలోని అన్ని విలేజ్ క్లీనిక్‌ల దగ్గర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఒక డాక్టర్‌తో పాటు పర్యవేక్షణ సిబ్బంది, ఉపకేంద్ర సిహెచ్‌ఓ, ఏఎన్ఎం, ఆశాకార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త, గ్రామవాలెంటీర్ లు ఉంటారని తెలిపారు. జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోకవర్ధన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మానస పుత్రిక ప్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అని మన మందరం ఈ కార్యక్రమంలో అంకిత భావంతో పని చేసి అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. రాయచోటి డివిజన్ డిప్యూటి డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఏ ఒక్క లబ్దిదారుడు తప్పిపోకుండా ప్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ లో సేవలు అందించాలని తెలిపారు. డిస్ట్రిక్ట్ ప్రోగామ్ ఆఫీసర్ ఆర్.బి.ఎస్.కె. మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానంలో గ్రామాన్ని సందర్శించినప్పుడు స్కూల్స్‌ను సందర్శించి విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి రక్తహీనత గల వారిని గుర్తించి చికిత్స నిర్వహించాలన్నారు. 104 జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కు అన్నీ రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డిప్యూటీ డిఎం హెచ్‌ఓ డాక్టర్ శేఖర్, జిల్లాలోని పి.హెచ్‌సిల వైద్యులు, ఎన్‌హెచ్‌ఎమ్ సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్‌లు బలరామ రాజు, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు స్వర్ణయుగం

**పేద ప్రజల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం**

**- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి జగన్‌మో హన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఎక్క డా లేని విధంగా అనేక సంక్షే మ, అభివృద్ధి పథకాల వరాల జల్లులు అందిస్తున్నారని ఎ మ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో ని 28వ వార్డు బోవిళ్ళవారిపల్లె సచివాలయం నుండి పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల మధ్య గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి ప్రభుత్వం నుండి ప్రజలకు వచ్చిన సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షే మం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని, పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజలకు చేరుతున్నాయని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్తి స్థాయిలో అందడం జగన్‌మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతుందన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు వచ్చేలా ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి వాలంటీర్ల ద్వారా ప్రజల ముంగిటకే పథకాలు తీసుకుపోయే విధంగా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకటకృష్ణా రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ, సింగసాని శివయ్య, పుత్తా శ్రీరాములు, వాకమళ్ళ నారాయణ రెడ్డి (బాబు), యద్దారెడ్డి, పంగా చెన్నకృష్ణా రెడ్డి, వాకమళ్ళ రంగారెడ్డి, పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, మనోహర్, రిటైర్డ్ ఎంప్లాయ్ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.